# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 209 పేజీలు - 08 ఆదివారం 22 జూన్ 2025




## మరోమారు ప్రణీత్ రావు విచారణ

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్21:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు మరోసారి విచారించారు. 5 గంటల పాటు ప్రణీత్ రావును సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఉదయం 11గంటలకు హాజరయిన ప్రణీత్ రావు...విచారణ ముగిసిన తర్వాత సాయంత్రం 4గంటలకు తిరిగి వెళ్లిపోయారు. ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారు, అప్పటి పోలీసు ఉన్నతాధికారుల ప్రమేయం ఈ వ్యవహారంలో ఏ మేరకు ఉందనే కోణాల్లో విచారణ కొనసాగినట్లు సమాచారం.








☛ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక ☛విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం ☛ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు చేసిన ప్రధాని ☛యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోడీ వ్యాఖ్య

## గిన్నిస్ రికార్డును సాధించిన
# యోగాంధ్ర

**తొలి అక్షరం/విశాఖపట్టణం,జూన్ 21:** విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు మిగతావి 2లో

---

# భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రాక్షాళన


### - అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్21:** భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణితో సర్వనాశనం చేశారని అన్నారు. ఇప్పుడు అన్నీ సవరించి సక్రమ మార్గంలో పెట్టే ప్రయత్నంలో ఉన్నామని అన్నా రు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా శనివారం అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరిం చారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ మిగతావి 2లో

# జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

### - కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 21:** ఆర్థికంగా దేశం బలపడకపోవడానికి దేశ జాభా కారణమని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అభిప్రాయపడ్డారు. తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలో తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. దేశ జనాభా ఇందుకు కారణమన్నారు. జనాభా నియంత్రణను భాషా లేదా మతపరమైన సమస్యగా కాకుండా ఆర్థిక మిగతావి 2లో

## ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు
# సమర్థనీయం కాదు

### ☛భారత్ దౌత్యనీతిని ప్రదర్శించాలి : సోనియా



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 21:** ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఖండించారు. మోడీ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ విషయంలో భారత్ మౌనం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతపై సోనియా గాంధీ స్పందించారు. భారత్ చారిత్రక నైతిక స్థైర్యాన్ని కోల్పోయిందని.. మానవ హక్కుల ఉల్లంఘనలపై మౌనం బాధాకరమన్నారు. అంతర్జాతీయ మానవతా బాధ్యతను గుర్తు చేశారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వ్యాసం రాశారు. దాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్‌లో పంచుకున్నారు. ఇరాన్ భారతదేశానికి మిత్ర దేశమని, ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ బాగానే ఉన్నాయని సోనియా గాంధీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఇరాన్- భారత్ మధ్య స్నేహానికి ఉదాహరణగా.. 1994 నాటి జమ్మూ కశ్మీర్ సమస్యను గుర్తు చేశారు. 1994లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మిగతావి 2లో

---

## పాడి కౌశిక్ రెడ్డికి
# ఊరట

### - షరతులతో కూడిన బెయిల్ మంజూరు



**తొలి అక్షరం/వరంగల్,జూన్21:** హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఊరట లభించింది. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన న్యాయస్థానం అతనికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. క్వారీ యజమానిని బెదిరించిన కేసులో పోలీసులు అతన్ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కాజీపేట రైల్వే కోర్టులో మిగతావి 2లో

## దేశంలో తెలంగాణలోనే
# స్టార్టప్ విజయవంతం

☛నాడు అన్ని కంపెనీలను సులువుగా అనుమతులు


☛దేశంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉంది : కేటీఆర్




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్21:** స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన మిగతావి 2లో

## హామీ మేరకు రైతుభరోసా
# నిధులు విడుదల

### - మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్21:** రైతుల ఖాతా ల్లో రైతు భరోసా నిధుల జమ కొనసాగుతోంది. ఇచ్చిన హామీ మేరకు నిధలును జమ చేస్తున్నా మని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ముందుంటుందని అన్నారు. అన్నదాతలకు సకాలంలో వ్యవసాయ పెట్టుబడి అందేలా చేస్తున్నామని అన్నారు. శనివారం 9 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. ఆరు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.7,770.83 కోట్లు జమ చేసినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారాస హయాంలో రైతుబంధు నిధుల విడుదల నెలలపాటు సాగేదని విమర్శించారు. 'మేం వేగంగా రైతు భరోసా ఇస్తుంటే భారాస నేతలు డ్రామాలు చేస్తున్నారు. ఓఆర్ఆర్ లోపల సాగు భూములను గుర్తించి వాటికీ రైతు భరోసా ఇస్తాం. పంట సాగయ్యే ప్రతి భూమికి రైతు భరోసా చెల్లిస్తాం. కోతల ప్రభుత్వమనే భారాస పార్టీని ప్రజలు తిరస్కరించారు. భారాస ప్రభుత్వం రుణమాఫీని ఎన్నేళ్లలో చేసిందో గుర్తు చేసుకోవాలి' అని తుమ్మల అన్నారు.

# జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

(మొదటి పేజీ తరువాయి)

సమస్యగా చూడాలన్నారు. చాలా అభివృద్ధి జరుగుతున్నా.. ఫలితాలు మాత్రం అందరికీ అందడం లేదన్నారు. ఇందుకు జనాభా పెరుగుదలే కారణమన్నారు. గత రెండు పర్యాయాల్లో మోదీ ప్రభుత్వం సాధించిన అనేక విజయాలను ఈ సందర్భంగా గడ్కరీ ప్రస్తావించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మిగిలే ఉందని వ్యాఖ్యానించారు. ఏదేమైనా తాను చేయాల్సిన పనులను పార్టీ నిర్ణయిస్తుందని, ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'ఇప్పటివరకు చూసిందంతా న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, బాధ్యతలు ఏంటనే విషయాన్ని పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ అప్పగించిన బాధ్యతలను నేను నిర్వర్తిస్తా. ఇటీవల రోడ్ల పనుల కంటే వ్యవసాయం ఇతర సామాజిక కార్యక్రమాలపై నేను ఎక్కువగా దృష్టి సారిస్తున్నా' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 11ఏళ్ల మోదీ పాలన గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన గడ్కరీ.. విదర్భలో రైతుల ఆత్మహత్యలను ఆపేందుకు కృషి చేయాలన్నదే తన కోరిక అన్నారు.

# భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రాక్షాళన

(మొదటి పేజీ తరువాయి)

సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రిలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# పాడి కౌశిక్ రెడ్డికి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

హాజరుపర్చారు. 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేశారని కౌశిక్‌రెడ్డి తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయమూర్తి.. కౌశిక్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. భారాస నేతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆరోపించారు. కాజీపేట కోర్టు.. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన అనంతరం భారాస నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి పోరాడుతున్నందుకే అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్ల క్రితం కేసులో అరెస్టు చేసి, కుట్ర పూరితంగా సెక్షన్లు మార్చారని ఆరోపించారు. పోలీసులు పెట్టిన సెక్షన్లు సరైనవి కావని తమ న్యాయవాదులు వాదించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించినా కోర్టులో న్యాయం జరిగిందన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తామంతా ప్రజల్లో ఉండి పోరాడుతామన్నారు.

# 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య : పొన్నం ప్రభాకర్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్21:** అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద విదేశాల్లో విద్యనభ్యసించేందుకు ఇక నుంచి ఏడాదికి 500 మందికి అవకాశం కల్పించనున్నారు. అందుకు సంబంధించిన ఫైలుపై తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, గిరిజన అభివృద్ధి, దివ్యాంగుల, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ తొలి సంతకం చేశారు. సచివాలయంలో 2వ అంతస్తులోని తన చాంబర్‌లో మంత్రిగా శనివారం ఉదయం ఆయన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 844 మంది దివ్యాంగులకు రూ.5 కోట్లతో స్వయం ఉపాధి కల్పించే యూనిట్ల మంజూరు, అదేవిధంగా దివ్యాంగులకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి తద్వారా 2367 మందికి 3.50 కోట్లను పంపిణీ చేసే ఫైలుపై సంతకం చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కీమ్ ద్వారా ఇప్పటివరకు ఏటా 210 మంది ఎస్సీ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నతవిద్యా అభ్యాసానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇప్పుడు విద్యార్థుల సంఖ్యను 500 లకు పెంచారు. అందుకు సంబంధించిన ఫైలుపై కూడా మంత్రి సంతకం చేశారు. అదేవిధంగా మేడారం జాతరలో ఏర్పాట్లకు సంబంధించిన రూ.45 కోట్ల పనులకు, రూ.79.61 కోట్లతో గిరిజన విద్యాలయాల మరమ్మతు పనులకు, మినీ గురుకులాల నిర్వహణకు 17.18 కోట్లను, అదేవిధంగా ఐఐటీ, నీట్‌లో ర్యాంకులను సాధించిన 100 మంది గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించేందుకు ఆమోదం తెలిపారు. అనుమతులు మంజూరు చేశారు. బాధ్యతలను స్వీకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, సంజయ్‌కుమార్, ధర్మపురి నియోజకవర్గ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు.

# గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. ప్రపంచ రికార్డులు నెలకొల్పడమే లక్ష్యంగా యోగా కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ... 'అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసిందని, ఆ ఘనత భారత్‌కు దక్కిందన్నారు. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక పక్రియ అన్నారు.. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు' అని మోదీ అన్నారు. 'ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు' అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు. 'యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు సమర్థనీయం కాదు

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్‌లో కశ్మీర్ అంశంపై భారతదేశాన్ని విమర్శించే తీర్మానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ తీర్మానాన్ని నిరోధించడంలో ఇరాన్ సహాయపడిందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా భారత్–ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలపడుతున్నాయని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితిలో.. శాంతి, సంభాషణల వారధిగా మారడానికి భారతదేశానికి దౌత్య శక్తి, నైతిక బాధ్యత ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక వియుక్త సూత్రం కాదని, పశ్చిమాసియా దేశాలలో నివసిస్తున్న.. పౌరులందరి భద్రతకు సంబంధించిన విషయం అని స్పష్టం చేశారు. వారి భద్రతను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం విదేశీ దౌత్యంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై హమాస్ జరిపిన దాడిని సోనియా గాంధీ ఖండించారు. హమాస్ పై ఇజ్రాయెల్ జరిపిన ప్రతీకారం.. భయంకరమైనదిగా, అసమానమైనదిగా అభివర్ణించారు. ఈ దాడిలో ఎన్నో ఇళ్ళు, కుటుంబాలు, ఆసుపత్రులు నాశనమయ్యాయని.. 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇంత భయంకరమైన దాడిని చూసి కూడా భారత్ మౌనంగా ఉండట కూడదన్నారు. ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంలో భారత్ కల్పించుకోకపోవడాన్ని ఆమె విలువ లొంగుబాటుగా ఉన్నదని విమర్శించారు. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను అనుసరించాలని ఆమె సూచించారు.

# దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ–హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు. కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు. వ్యక్తుల కంటే విధానాలకే మేం ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశంలోని 65 శాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అందుకే మేము వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ. 75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానా దాటి 2022 నాటికి నంబర్ వన్‌కు చేరింది అని కేటీఆర్ తెలిపారు. బటర్ ఫ్లై ఎఫెక్ట్ గురించి చెప్పుకున్నట్టే కేసీఆర్ ఎఫెక్ట్ గురించి కూడా చెప్పుకోవాలి. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుంది అనడానికి తెలంగాణ విజయగాథనే నిదర్శనం. కోటి ఇండ్లకు శుద్ధి చేసిన తాగునీటిని అందించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ ఒకటి. 80 మీటర్ల సముద్ర మట్టం నుంచి 618 మీటర్లకు నీటిని తీసుకెళ్లే ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారు. ఇన్ లాండ్ ఫిషరీస్‌లో తెలంగాణ నెంబర్ వన్. పారిశ్రామిక అవసరాల కోసం తగినంత నీటిని అందుబాటులో ఉంచిన రాష్ట్రం తెలంగాణ. కేసీఆర్ హయాంలో ఫ్లోరోసిస్ పూర్తిగా నిర్మూలించబడింది. హైదరాబాద్ లాంటి నగరానికి నీటి సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారాన్ని కేసీఆర్ చూపించారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థకు ప్రతినిధిగా మీ భాగస్వామ్యం కోసం వచ్చాను. మనం కలిసి అద్భుతాలు చేయవచ్చు. తెలంగాణకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని నేను బలంగా నమ్ముతున్నాను. ఈ ప్రపంచానికి ఇండియానే భవిష్యత్తు. తెలంగాణ తన విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

**బూర్గంపాడు ఘటన అమానుషం** బూర్గంపాడు మండలంలో గిరిజన మహిళలపై దాడి అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. బూర్గంపాడు ఘటన సీఎం ఆలోచనలకు అద్దం పడుతోందన్నారు. సీఎంగా అలాంటి వ్యక్తి ఉంటే రాజ్యాంగం ఎక్కడ అమలవుతుంది..? దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చే హామీ ఇదేనా..? దేశ మహిళలకు ప్రియాంకా గాంధీ ఇదే గౌరవం కోరుకుంటున్నారా..? మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతున్న సమానత్వం ఇదేనా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

# 22వేల మంది రైతులకు రైతు భరోసా ఎగవేత

- వారికి వెంటనే రైతు భరోసా సాయం అందించాలి
- లేకుంటే 22వేల మందితో ఓఆర్ఆర్ దిగ్బంధిస్తాం
- జిన్నారం రైతు ధర్నాలో హరీష్ రావు హెచ్చరిక

**తొలి అక్షరం/సంగారెడ్డి,జూన్21:** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధం చేస్తామని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదన్నారు. 22 వేల మంది రైతు కుటుంబాలతో ఓఆర్ఆర్ పై వంటావార్పు చేసి బంద్ చేస్తామని ప్రకటించారు. శనివారం సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు చేసిన రైతుల మహా ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ఏర్పాటు చేసి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేశారన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరగకుండా భరోసా కలిపించారన్నారు.రైతులు వ్యవసాయ భూముల్లో పంటలు సాగు చేస్తున్నా ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు చెల్లించడం లేదన్నారు. కేసీఆర్ రైతులకు ఎకరానికి రూ.10 వేలు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఫించన్ నెలకు రూ.2 వేలు ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే




రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చారని.. ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలలో రైతులకు వ్యవసాయం కోసం 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేసిందన్నారు. కరెంట్ కోతలు లేకుండ సరఫరా చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కోతలు ప్రారంభమైన్నాయని ఆరోపించారు. అనుముల రేవంత్‌రెడ్డి కాదు కోతల రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. పటాన్‌చెరు ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులు పంటలు సాగు చేసేందుకు అప్పులు చేసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతుల కుటుంబాలు అప్పుల పాలు కావడం జరిగిందన్నారు. రైతు భరోసాను ఎన్నిక భరోసాగా కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అందరికి ఇస్తామని ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగిలో రైతులకు రైతు భరోసా డబ్బులు వేయలేదని, మండలంలో ఒక్క గ్రామంలో ఉన్న రైతులకు వేశారన్నారు . ఓట్లు కోసం రైతు బంధు పథకంలో డబ్బులు వేస్తామని ప్రకటన చేశారని ఆరోపించారు. ఒక రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రైత భరోసా డబ్బులు రూ. 12 వేలు బాకి ఉందని, ముందుగా రైతులకు బాకీ ఉన్న రూ.12 వేలు వేయాలని డిమాండ్ చేశారు. రైతులను చైతన్యం చేసి రైతు భరోసా కోసం పోరాటం చేస్తామన్నారు. దేవుండ్ల మీద ఒట్టు వేసి హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఒక ఎమ్మెల్యే అడిగిన నిధులు మంజూరు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి కుర్చీలో ఉండి రాష్ట్రం పరువు తీస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ గ్రామా పంచాయతీలకు ట్రాక్టరులు పంపిణి చేస్తే డీజిల్‌కు పైసాలు లేక పనులు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులను మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం తగ్గిపోయిందన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్, జహీ రాబాద్, దుబ్బాక, నర్సాపూర్ ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతరెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ కో ఆర్డినేంటర్ ఆదర్శరెడ్డి, ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం గౌడ్, బాల్‌రెడ్డి, మాణిక్యం, తొంట అంజయ్య, సోమిరెడ్డి, చంద్రాగౌడ్, ఐలాపూర్ మాణిక్ యాదవ్, పాల్గొన్నారు.

# హైడ్రా అంటే కూల్చివేతలు కాదు

- పర్యావరణహిత నగరాభివృద్ధికి కృషి
- రుణాలు ఇచ్చేముందు బ్యాంకర్లు వివరాలు చూడాలి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్21:** సొంతింటి కలను సాకారం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఇల్లు కొనేందుకు రుణాలిచ్చే ముందు అన్ని విధాలా సరి చూసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ వాల్యుయర్స్, రిజిస్టర్డ్ వాల్యుయర్స్ ఫౌండేషన్, ఎక్షు హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ట్రాన్స్‌ఫర్‌మేటివ్ ఎరాలో వాల్యుయేషన్' అంశంపై జరిగిన జాతీయ సదస్సులో రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సుస్థిర వ్యాపారానికి హైడ్రా దోహదం చేస్తోందని అందరూ గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా సొంతింటి కలను సాకారం చేయడంలో



రియల్ ఎస్టేట్ సంస్థలతో పాటు, ఆ ఇంటికి రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలు కూడా బాధ్యత వహించాలని రంగనాథ్ సూచించారు.గతేడాది జులై 19న హైడ్రా ఏర్పడిందని.. అంతకుముందు వెలసిన నివాస ప్రాంతాలతో పాటు, అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న వాటి జోలికి వెళ్లబోమని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగిస్తామన్నారు. హైడ్రా అంటే కూల్చివేతలు కాదు.. పర్యావరణ హితమైన నగరాభివృద్ధికి దోహదం చేసే సంస్థగా అందరూ గుర్తిస్తున్నారని వివరించారు. సర్వే నంబర్ ఒకటి చూపించి.. వేరే చోట ఇళ్ల నిర్మాణం చేపడుతున్నవారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్థిక సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలకు ఆస్తి విలువలను నిర్ణయించడంలో పారదర్శకత, నమ్మకం, కచ్చితత్వాన్ని నిర్ధరించడంలో వాల్యుయేషన్ నిపుణుల పాత్ర చాలా కీలకమైందన్నారు. స్థిరాస్తుల విలువ నిర్ధరించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత ఉపయోగంగా ఉన్నా.. క్షేత్రస్థాయి పరిశీలన కూడా అంతే ముఖ్యమన్నారు. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి.. వరద ముప్పులేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనేది హైడ్రా లక్ష్యమని రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే చెరువులు, నాలాలు, పార్కులు, రహదారుల ఆక్రమణలను నిరోధించి.. ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడేందుకు హైడ్రా ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఓఆర్ఆర్ పరిధిలో వెయ్యికి పైగా ఉన్న చెరువుల పునరుద్ధరణ జరిగి.. పార్కులన్నీ పచ్చగా ఉన్నప్పుడు పర్యావరణ సమతుల్యత సాధించగలుగుతామన్నారు.

## కులం పేరుతో దూషించారని ఎస్సీ,ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించిన వానరాసి నర్సింలు

- కులం పేరుతో దూషించిన వ్యక్తి పై ఎస్సీ ఎస్టీ కమిషన్‌లో ఫిర్యాదు
- మోత్కూల గూడ గ్రామ మాజీ సర్పంచి ఏలమ్మ కుమారుడు వానరాశి నర్సింలు




**తొలి అక్షరం/నందిగామ,జూన్ 21:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామ మాజీ సర్పంచ్ ఏలమ్మ కుమారుడు వానరాశి నర్సింలు తనను గ్రామానికి చెందిన జెట్ట శంకరయ్య, అతని కుమారుడు జెట్ట రవి, అతని తమ్ముని కుమారుడు జెట్ట హరీష్ లు కులం పేరుతో దూషించారని హైదరాబాద్ నగరంలోని ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.ఈ నెల 4న మోత్కూల గూడెం లో జరిగిన రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, అధికారుల, ప్రజా ప్రతినిధుల, గ్రామస్తుల సమక్షంలో బహిరంగ గా కులం పేరుతో దూషించి అవమానపరిచి, బెదిరించిన సంఘటనను కమిషన్ దృష్టికి తీసుకెళ్ళాడు.తనకు జరిగిన అన్యాయం, అవమానం పై స్థానిక నందిగామ పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు స్థానిక పోలీసులు అతని పై అతని కుమారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయలేదని కూడా కమిషన్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ ఎందుకు చేయలేదో అనే అంశం పై కమిషన్ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.తనకు సంబంధం లేని జెట్ట శంకరయ్య గత 20 రోజుల నుండి అనేక రకాలుగా భయభ్రాంతులకు గురిచేస్తూ మళ్ళీ మళ్ళీ కులం పేరుతో అవమానిస్తూ వేదనకు గురిచేయడం అలాగే పోలీసులు కూడా చర్యలు తీసుకోకపోవడం పట్ల , కేసు నమోదు చేయకుండా న్యాయం చేయకుండా వేధిస్తున్న కారణంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ ను ఆశ్రయించినట్లు బాధితుడు నర్సింలు వాపోతున్నాడు.

## బీసీల సత్యాగ్రహ దీక్ష



**తొలి అక్షరం/కాజీపేట:** బీసీ విద్యా ర్థులకు కూడా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ సాధనకై బీసీ జాక్ నాయకులు ధారబోయిన సతీష్ ఆధ్వర్యంలో హన్మకొండ ఏకశిలా పార్క్ లో జరిగిన బీసీల సత్యాగ్రహ దీక్షను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు చెల్లించే ఫీజు రియంబర్స్మెంట్ పై ఆంక్షలు పెట్టిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు పూర్తి రియంబర్స్మెంట్ చెల్లిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి హామీలను అమలు చేయకుండా బీసీ విద్యార్థులను మోసం చేస్తుందని విమర్శించారు.పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం కింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను 300 నుండి 800 కు పెంచే ప్రాతిపదికను సంబంధించి ఫైలు గత పది నెలలుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో అనుమతి కోసం ఎదురుచూస్తుందన్నారు.స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు సాధించడంలో వైఫల్యం చెందిందని బడ్జెట్లో బీసీల సంక్షేమం 20 వేల కోట్ల రూపాయలు కేటాయించకుండా మోసం చేసిందని అన్నారు. భవిష్యత్తులో ఉద్యమాల ద్వారానే బీసీల సమస్యలను డిమాండ్లను సాధించుకుంటామని దీక్ష శిబిరంలో బీసీ నాయకులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరునహరి శేషు, నూతకంటి ఆనందం, డాక్టర్ పాలడుగుల సురేందర్, డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్, చిన్నాల యశ్వంత్ యాదవ్, బండి డానియల్, నేదునూరి రాజమౌళి, బుట్టి శ్యామ్ యాదవ్, జనార్ధన్, మోహన్, ప్రసాద్, క్రాంతి, ప్రవీణ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

- కార్యక్రమం నిర్వహించిన ఆయుష్మాన్ ఆరోగ్య ఆయుర్వేద వైద్య శాల డాక్టర్ రవి కుమార్, యోగ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్



**తొలి అక్షరం/పెద్దవంగర, జూన్ 21:** మండలంలోని వడ్డేకొతపెల్లి జెడ్పి ఎచ్ ఎస్ పాఠశాలలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మంధీర్ డాక్టర్ రవికుమార్ యోగ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యోగా ఆసనాలు చేయించి, ప్రతి వ్యక్తి ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యపరంగా దృఢపడుతారు అని ప్రతిరోజు ప్రతి మనిషి నడక నడవడం వలన, ధ్యానం చేయడం, ప్రాణాయామం చేయడం, వలన, మనిషి యొక్క ఆరోగ్యం మెరుగు పడడమే కాకుండా , జీవితం యొక్క లైఫ్ పొడిగించబడుతుంది అనీ తెలియజేశారు. అందువలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు శారీరక యోగాసములతో పాటు ధ్యానం కూడా చేయాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా వాకింగ్ చేస్తూ, యోగాసనాలు చేస్తూ, ధ్యానము తప్పకుండా చేయాలని తెలియజేశారు. పల్లె దవాఖాన సి ఎచ్ ఓ రాజ్ కుమార్ జెడ్పి ఎచ్ ఎస్ ఎస్ పాఠశాల హెడమాస్టర్ శేషవల్లి.సురేందర్. ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ సుకన్య. అరుణ. ఎ ఎన్ ఎం బూబా. ఆశవర్కర్. రజిత. హేమలత. పంచాయతీ కార్యదర్శి పరమేష్. మాజీ ఎంపీటీసీ సాయిని ఝన్సీ. మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ముత్తినేని శ్రీనివాస్. తంగేళ్లపెల్లి మల్లికార్జున చారి.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




## ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎంహెచ్ ఓ





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 21:** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ఆఫీసులో డాక్టర్ బి విజయలక్ష్మి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ బి విజయలక్ష్మి హెల్త్ స్టాఫ్ తో యోగా ఆసనాలు చేయించి, ప్రతి వ్యక్తి ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యపరంగా దృఢపడుతారు అని తెలియజేశారు. ప్రతిరోజు ప్రతి మనిషి నడక నడవడం వలన, ధ్యానం చేయడం, ప్రాణాయం చేయడం, అలోమా ..విలోమా చేయడం వలన, మనిషి యొక్క ఆరోగ్యం మెరుగు పడడమే కాకుండా , జీవితం యొక్క లైఫ్ పొడిగించబడుతుంది అనీ తెలియజేశారు. అందువలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు శారీరక యోగాసములతో పాటు ధ్యానం కూడా చేయాలని తెలియజేశారు. తదుపరి హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా వాకింగ్ చేస్తూ, యోగాసనాలు చేస్తూ, ధ్యానము తప్పకుండా చేయాలని తెలియజేశారు. యోగాసనులతోపాటు ప్రతి మనిషి 45 సంవత్సరములు దాటిన తర్వాత , తను తీసుకునే ఆహారపు అలవాటులను మార్చుకోవాలని తెలియజేశారు. 45 సంవత్సరముల తర్వాత మాంసాహారం తక్కువ చేసి శాఖాహారం ఎక్కువగా తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు బాగా తీసుకోవాలని జె.శ్రీనివాసులు చెప్పారు. శాకాహారము తీసుకుంటూ , జీవన శైలిని మార్చుకున్నట్లయితే ప్రతి మనిషి ఎక్కువ కాలం జీవించవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు , హెల్త్ సూపర్వైజర్ అమృత, స్టాఫ్ నర్స్ వినీత, ఆసుపత్రి హెడ్నర్స్ మరియు స్టాఫ్ అన్వర్ , రవికుమార్, గౌస్, ఏఎన్ఎం సుందరి మరియు ఆశలు పాల్గొన్నారు.

## యోగా చేయండి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండండి

- ఆరోగ్యమే మహా భాగ్యం
- ప్రపంచానికే యోగను పరిచయం చేసిన ప్రధాని మోదీ
- ఎంకనోళ్ల వెంకటేష్ " బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చ కార్యవర్గ సభ్యులు





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ రోజు, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చ కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్ ఆర్ యస్ యస్ కార్యకర్త మల్లేష్ పూజారి, బూత్ కమిటీ అధ్యక్షులు కొడవటి నర్సింలు తో కలిసి ఎలికట్ట గ్రామంలో యోగా ఆసనాలు చేశారు.ఎంకనోళ్ల వెంకటేష్ "ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ సంస్కృతిలో యోగా ఒకటి అని దాన్ని అందరూ మరిచిపోయిన వేల మరల ప్రజలకు దగ్గరచేసి పునర్జీవం పోసిన మన ప్రధాని నరేంద్ర మోదీ ఆరోగ్యంగా ఉందారానికి యోగా ఎంతో అద్భుతంగా మేలు చేస్తుందని , ప్రస్తుత పరిస్థితుల్లో యోగా మనిషి జీవన శైలికి ఎంతో అవసరమని తెలిపారు.ఒక మనిషికి ముఖ్యం తన ఆరోగ్యమే అని ఆరోగ్యంగా ఉంటేనే ప్రతి ఒక్కటి అని దాన్ని కాపాడుకోవడం మన అవసరం అందుకే ప్రతిరోజూ ఒక గంట సేపు యోగా ఆసనాలు వేస్తే ఎన్నో రోగాలు దూరం అవుతాయి అని పేర్కొన్నారు.యోగాను మన ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచానికే పరిచయం చేశారు అని వేరే దేశంలో కూడా యోగా ను అనుసరిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని అన్నారు.చివరికి మన సంస్కృతి సాంప్రాయాలను కూడా ప్రపంచ దేశాలు అనుసరిస్తున్నాయి ఈ ఘనత మన ప్రధాని నరేంద్ర మోదీ గారికి దక్కుతుందని,ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ అందుకు యోగా ఆసనాలు ప్రతిరోజూ ఉదయం చేస్తే మనం ఆరోగ్యంగా ఉంటూ ఆరోగ్యకరమైన సమాజం తయారు అవుతుందని ప్రతి ఒక్కరికీ ఎంకనోళ్ల వెంకటేష్ పిలుపునిచ్చారు.

## కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 21:** ప్రభుత్వం ఎన్నికలకు ముందు కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష,కార్యద ఈర్లపల్లి ముత్యాలు, గంటెపాక శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామన్నపేట మండల కేంద్రం స్థానిక కాచం కృష్ణమూర్తి భవన్లో జరిగిన ప్రజానాట్యమండలి మండల మూడవ మండల మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి వారికి నెలకు 5000/- రూపాయల పెన్షన్ మరియు ఇళ్ల స్థలాలను ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని అన్నారు.వెంటనే ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కోలాటం మరియు డప్పు, జానపద కళాకారుల అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని,వృద్ధ కళాకారులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని ప్రతి మండల కేంద్రంలో కళాకారుల భవనాలను ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షంలో కళాకారుల ఆట-పాట చేపట్టి ప్రజలను చైతన్యవంతం చేసి ప్రభుత్వ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు కందుల హనుమంతు, అధ్యక్ష, కార్యదర్శులు మేడి పృథ్వి, గంటెపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి నరేష్, బర్రె మధు, శివగళ్ల సంపత్, మద్దూరు సాయికుమార్, వల్లమళ్ల నరేష్, జంపాల ఉమాపతి, వడ్లకొండ రమేష్, తొలుపునూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




## మంచి వ్యక్తిత్వం ఆరోగ్యం దీర్ఘాయుష్షు యోగాతో సాధ్యం....

- చిర్ర యాకాంతం గౌడ్...



**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 21:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో వివిధ ప్రభుత్వ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ స్వయంగా ఆసనాలు వేస్తూ విద్యార్థులతో వేయించారు.అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా మంచి వ్యక్తిత్వం అలవాటుతో పాటు ఆరోగ్యము ఆయుష్షు కూడా పెరుగు తుందని , ప్రతి విద్యార్థి యోగా చేయడంతో పాటు తమ తల్లిదండ్రులతో కూడా చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాపన్నపేట జూనియర్ కాలేజీలో యోగా దినోత్సవం





**తొలి అక్షరం/పాపన్నపేట జూన్ 21:** మండల కేంద్రమైన పాపన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. నారాయణ గుప్తా, యోగ శిక్షకుడు కృష్ణ హాజరై మాట్లాడారు. మనసును శరీరాన్ని ఏకం చేయడమే యోగా అన్నారు. నిత్యం యోగా చేయడం వలన ప్రతి ఒక్కరూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉంటారన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప విజ్ఞానాల్లో యోగా ప్రత్యేకమైనది అన్నారు. అంతకుముందు యోగా శిక్షకులు కృష్ణ విద్యార్థుల చేత యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హీరా బాయ్ పార్థివదేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా బోనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ధీరావత్ లింగ నాయక్ మాతృమూర్తి హీర బాయ్ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి మరియు మాజీ ఎంపీపీ చిమ్మల సుధీర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గొడుగు శోభా చంద్రమౌళి, కట్ట శ్రీకాంత్ గౌడ్, పాచ్య నాయక్, బోనం కూర మల్లేష్, జూపల్లి భరత్, బోర్ర నరసింహా, తిప్పారం భాను ప్రకాష్, మానుక రాజు యాదవ్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.







## ఘనంగా యోగా దినోత్సం

**- మంచి వ్యక్తిత్వం ఆరోగ్యం దీర్ఘాయుష్షు యోగాతో సాధ్యం: మండల ఎంఈఓ రామ్మోహన్**

**తొలి అక్షరం/నరసింహులపేట జూన్ 21:** మండల కేంద్రంలోని హైస్కూల్‌లో వివిధ ప్రభుత్వ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంఈఓ రామ్మోహన్ మాట్లాడుతూ స్వయంగా ఆసనాలు వేస్తూ విద్యార్థులతో వేయించారు. యోగా చేయడం ద్వారా మంచి వ్యక్తిత్వం అలవాటుతో పాటు ఆరోగ్యము ఆయుష్షు కూడా పెరుగు తుందని , ప్రతి విద్యార్థి యోగా చేయడంతో పాటు తమ తల్లిదండ్రులతో కూడా చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు

**• ప్రభుత్వ పాఠశాలలు ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు • ప్రైవేటు పాఠశాల బస్సు అడ్డుకున్న గ్రామస్తులు**



**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 21:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలోని నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీ క్యాంపు తండా పరిధిలోని వనాలకు ఒట తండాలలో తిరుగు తున్న శ్రీ చైతన్య లిటిల్ సిటిజెన్ ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన వాహనాలను మినీ బస్ అడ్డుకున్న గ్రామస్తులు.... ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన వాహనాలు తమ గ్రామంలో తిరుగొద్దంటూ మా ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల విద్య ప్రామాణికంగా ఉంటున్నాయని స్థానికులు నిరసన తెలిపారు.


## ఆయుర్వేద ఆసుపత్రిలో యోగ డే




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఆయుర్వేద వైద్యశాల వైద్యురాలు డాక్టర్ జయశ్రీ యోగ డే సందర్భంగా మహిళలతో యోగ నిర్వహించారు.సాయి సేవ సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, తాజామాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి,మాజీ మహిళా అధ్యక్షురాలు, మహిళలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** ఇటీవల స్వల్ప ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని శనివారం రోజు తాజామాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జగదీష్ రెడ్డితో పాటుగా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.



# పోస్టరు ఆవిష్కరణ...

**• 25న వరంగల్లో జరుగు సదస్సునుజయప్రదం చేయండి**

**• సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శిలిఊడుగుల లింగన్న దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న**



**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 21:** నరసింహుల పేట మండల కేంద్రంలో.సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు.డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో. ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగిస్తున్న హత్యా కాండను వెంటనే ఆపాలని మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో బేశరత్తుగా శాంతి చర్చలు జరపాలనీ డిమాండ్ చేస్తూ వరంగల్లో జరుగు సదస్సును.విజయవంతం నరసింహులపేట.మండల కేంద్రంలో. పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న. దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న.మాట్లాడుతూ. ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న మధ్య భారతంలో ఆదివాసి జాతి జననానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం హత్యాకాండ కొనసాగిస్తుందన్నారు. మావోయిస్టు పార్టీ నాయకులను బూటకపు ఎన్కౌంటర్ల పేరట హత్యలు చేస్తున్నార న్నారు. కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీ తో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25..న జరిగే సదస్సుకార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు నాగలి శీను ఎస్.కె సాజన్ రాజయ్య లక్ష్మి భాగ్యమ్మ రాములు అంజయ్య ఊడుగుల లింగన్న తొర్రూరు డివిజన్కార్యదర్శి సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ. తొర్రూరు డివిజన్ కమిటీ.

## అనంత స్వర్ణగిరిలో శ్రీపట్టాభి సీతారామచంద్రస్వామి ద్వితీయ వార్షికోత్సవం

**• అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు...**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 21:** రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామ మరియు తుమ్మలగూడెం , మాంద్ర గ్రామాల పరిధిలో ఉన్న అనంత స్వర్ణ గిరి శ్రీ పఠాభి సీతారామచంద్ర స్వామి కళ్యాణ ద్వితీయ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా 3 రోజుల పాటు చండీ ఉపాసకులు కోటి దీపోత్సవ ప్రధాన పురోహితులు బ్రహ్మశ్రీ రేవల్లి రాజు శర్మ గారు , శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షులు ఉంద్రా లింగారెడ్డి బాగ్యమ్మ గార్ల ఆధ్వర్యంలో కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో వేద పండితుల మద్య సన్నాయి మరియు హనుమాన్ భజన భక్త బృందం చే సంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ మూడు రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని.ఆదివారం రోజున ఉదయం నుండి మాహా సుదర్శన హెూమం , పూర్ణాహుతి బలిహరణ , మంగళ శాసనములు తోపాటు విష్ణు సహస్రనామాలు , స్తోత్ర పారాయణం, ఉత్సవ ప్రధాన హెూమం , పూర్ణాహుతి విన్నపాలు , మంగళ శాసనములు లాంటివి జరుగుతాయి అధిక సంఖ్యలో విచ్చేసిన జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి నరసింహచార్యులు , మనీ , యాట వెంకన్న , వర్రే నరసింహ , సామజిక కార్యకర్త వేముల సైదులు , కొనతం కృష్ణారెడ్డి , యనాల నర్సి రెడ్డీ, దంతూరి లింగయ్య ,సత్తయ్య , నల్ల ప్రకాశ్ రెడ్డి, నర్సి రెడ్డీ, తదితరుల మహిళలు అధిక పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం


**• ఆలేరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో**

**• ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** నిత్యం యోగా చేయడం ద్వారా శారీరక, మానసికంగా, ఉల్లాసంగా జీవనాన్ని కొనసాగించవచ్చని ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో కలిసి జడ్జి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ దైనందిక జీవితంలో యోగాను ప్రతి ఒక్కరూ అంతర్భాగంగా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమరాజు, న్యాయవాదులు తుంగ హరికృష్ణ, పారునది రవికుమార్, సిద్ధులు, తోటకూర రాజు, న్యాయస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 21న త్వరగా చీకటి కాదు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్21:** జూన్ 21 న త్వరగా చీకటి పడదు. ఈ రోజు ఎందుకంటే పగలు ఎక్కువగా ఉండే రోజు. ఈరోజు పగలు ఎక్కువగా ఎందుకు ఉంటుంది అంటే ఉత్తరార్ధగోళంలో ఉన్న మనకు ఈరోజు సంవత్సరం అంతా పొడవైన(ఎక్కువగా)పగలు ఉండే రోజు ఇదేను. దీనినే ఆయనాంతము అని పిలుస్తారు. ఉత్తరాయణంలో సూర్యుడు కర్కాటక రేఖలోకి వచ్చి అత్యధికంగా చేరుకున్న సమయంలో ఉంటారు. జూన్21రోజున సూర్య కిరణాలు భూమిపై ప్రత్యక్ష కోణంలో పడతాయి.దీనివల్ల వెలుతురు పగలు ఎక్కువసేపు ఉండీ సాయంత్రం అలసయ్యంగా చీకటి పడుతుంది. ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న రాత్రి సమయం ఎక్కువగా ఉంటుంది. ఇది ఉత్తరాయణం దక్షిణాయణం అని పిలుస్తుంటారు.

## న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**• యోగాసనాల శిక్షణలో పలువురు విద్యార్థిని విద్యార్థులు • సాధనతో సంపూర్ణ ఆరోగ్యం.... న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ శిక్షకుడు అహ్మద్ ఖాన్( బ్రూస్ లీ)**





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 21:** సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ శిక్షకుడు అహ్మద్ ఖాన్ తన వద్ద శిక్షణ పొందుతున్న కుంగ్ ఫు విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని పట్టణంలోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీలో యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కుంఫు విద్యార్థిని విద్యార్థులు యోగాసనాల సాధన చేస్తూ, మానసిక స్థైర్యం పొందడానికి ధ్యానం చేశారు. ఈ సందర్భంగా శిక్షకుడు అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ యోగాసనాల ద్వారా శారీరక గట్టితనంతో పాటు, ధ్యానం ద్వారా మానసిక బలం చేకూరి విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో పాటు, చదువుల్లో కూడా ముందంజలో ఉంటారని, పోటీ పరీక్షలను తట్టుకొని నిలబడి విజయం సాధించడంలో ముందుంటారని పేర్కొంటూ, సాధన చేయడం ద్వారా మంచి మనుషులుగా మారి సమాజ హితాన్ని కోరుకునే వారమవుతామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మచ్చలేని రాజకీయనేత నిస్వార్థ సేవలకు చిరునామా!

**• మా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు నేత మాట్లాడుతూ మచ్చలేని రాజకీయ నేత , నిస్వార్థ సేవలకు చిరునామా!మా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అని అన్నారు . అధికారం ఉన్న లేకున్నా పదవులు ఉన్న లేకున్నా ప్రజా సేవే ధ్యేయంగా ప్రజల సమస్యలను తీర్చటమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్న డైనమిక్ లీడర్ బీర్ల ఐలన్న మీద అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కోరారు . బీర్ల ఫౌండేషన్ ద్వారా ఎందరికో సహాయ సహకారాలు అందించిన బడుగు బలహీన వర్గాల పెన్నిధి , సకలజన నేత బీర్ల ఐలయ్య మన ఆలేరు నియోజకవర్గానికి శాసన సభ్యులుగా ఉండడం మన అదృష్టం అని అన్న అని అంటే చాలు నేను వున్నను అని అభయం ఇచ్చే ఐలన్నపై మతి భ్రమించి మాట్లాడుతున్న నేతలు కండ్లు పెద్దగా చేసుకొని చూడాలని అభివృద్ధి విషయంలో మీ పాలనలో ఎలా చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ విప్ గా బీర్ల ఐలయ్య బాధ్యతలు తీసుకున్న తరువాత అభివృద్ధి ఎంత వేగంగా జరుగుతుందన్న విషయాన్ని గమనించాలని అభివృద్ధి అంటేనే ఐలన్న అని ప్రజా పాలన సాగిస్తున్న ఐలన్నతో మీకు పోలిక ఎక్కడ అని అన్నారు . ఇకనైనా బుద్దిగా ఉంటూ ప్రజా పాలన ప్రభుత్వానికి , ప్రజలకు మద్దతుగా ఉండాలని సూచించారు . అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తే రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్ ,భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్ , పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ కాజా అజీముద్దీన్, నాయకులు కాజం, ఇస్మాయిల్, ముజీబ్, అంజద్, శివకుమార్, సుభాష్, నితీష్, సైదులు, తదితరులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ సిద్ధాంతకర్త అయిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ ని ఈ సందర్భంగా స్మరించుకుంటూ అతని జీవితం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అంకితం ఇవ్వడం జరిగిందని అతను ప్రొఫెసర్గా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థి దశనుండే ఎంతోమందిని తెలంగాణ రాష్ట్ర పోరాటం కోసం తయారు చేయడం జరిగిందని అతను కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసిన సమయంలో కేసీఆర్ తోనే తెలంగాణ సాధిస్తుంది అని అతని వెంబడి ఉంటూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అత్యంత కీలక పాత్ర వహించడం జరిగిందని కానీ దురదృష్టవశాత్తు అతను తెలంగాణ రాష్ట్రం ఏర్పడే కొద్ది కాలం ముందే మరణించడం జరిగిందని తెలియజేసుకుంటూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ మరియు ప్రజలు కృషి చేయాలని కోరడం జరిగింది.



### ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవడానికి

# యోగా అమూల్యమైన సాధనం

● పంచాయతీ కార్యదర్శి చిప్పలపల్లి జనరంజన్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలతో యోగ దినోత్సవం సందర్భంగా యోగ పద్ధతులు వివరించి చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవరుచుకోవడానికి యోగా అమూల్యమైన సాధనమని పంచాయతీ కార్యదర్శి చిప్పలపల్లి జనరంజన్ పేర్కొన్నారు. యోగా.. శరీరం, మనస్సు, ఆత్మకు మధ్య సమతుల్యతను సాధించే ప్రాచీన భారతీయ సంప్రదాయ విధానమని అన్నారు. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను భాగం చేసుకోవాలని, ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించడంలో ఎంతో తోడ్పాటునిస్తుందని "ప్రపంచ యోగా దినోత్సవం" సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం,ఉపాధి హామీ క్షేత్ర సహయకులు నోముల రవిందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, విబీకే నోముల సరిత, ఆశాకార్యకర్త రాచమల్ల రజిత శ్రీహరి, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, ఉపాధి హామీ కూలీలు తుమ్మల పావని, తుమ్మల రమణ, పద్మ, తొల్పునూరి పూలమ్మ, సూజాత, బట్టు మంగమ్మ, కొమిరెల్లి యాదమ్మ,ఏనుగు కృష్ణారెడ్డి, నాగం నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించిన ప్యారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అక్కంపల్లి గ్రామ పంచాయతీలోని అంగన్వాడి సెక్టార్ ను మండల న్యాయ సేవ అధికార సంస్థ సంబంధించి పారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం సందర్శించి అంగన్ వాడి కేంద్రం లో ఉన్న పిల్లల కుటుంబ సభ్యులకు పిల్లల పోషన్ స్థితి గురించి తెలిపి ప్రతి ఒక్కరూ పోషకాహారం తినాలని బాలికలు తల్లులు మహిళాలు పోషణ ఆహార లోపం చిన్నారులు బాలింతలు పౌష్టిక హారం తీసుకుంటే సంపుర్ణ ఆరోగ్యంగా ఉంటారని చిరుదాన్యాలు పోషకాహారం చిన్నారులకు బాలింతలు అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలు 0 నుండి 5 సంవత్సరాల మగ పిల్లలు 12 మంది ఆడ పిల్లలు 06 మంది మొత్తం 18 లు ఉన్నారు. గర్బినీలు - 2 బాలింతలు 1 ఉన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంజుల, ఎఎన్ఎం యు లక్ష్మి, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌కు సన్మానం

● ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో దళిత సమస్యలపై వినతిపత్రం అందజేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ కార్యాలయంకు సమీక్ష సమావేశానికి విచ్చేసినతెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకి ఎంఎస్పీ ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లాలోని దళిత సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ఈ క్రింది అంశాలపై వినతి పత్రం అందజేయడం జరిగింది అని తెలిపారు. 1) తొలివిడత దళిత బంధు పథకం క్రింద యాదాద్రి భువనగిరి జిల్లాలో లబ్ది పొందిన దళిత బంధు లబ్ది దారులలో పూర్తి అమౌంట్ వేయకుండా ఉన్న పెండింగ్ మొత్తాల నిధులను విడుదల చేయాలి. 2) జిల్లా లో అన్ని గ్రామాల్లో ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ భూములు సేద్యం చేసుకుంటూ భూములపై ఖాబ్జాలో ఉన్న నిరుపేద దళితులకు ప్రభుత్వం పట్టాలు జారీ చేయాలి. 3)యాదగిరిగుట్ట పట్టణంలో 314 సర్వే నంబర్ లో సుమారు 10 సంవత్సరాలనుండి ఖబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమికి అంబేద్కర్ భవన్ పేరిట పట్టా ఇవ్వాలి. అంబేద్కర్ భవన్ కు నిధులు కేటాయించాలి. 4) ప్రతి నెల వివిధ మండలాల్లోని ఏదేని ఒక గ్రామంలో నిర్వహిస్తున్న సివిల్ రైట్స్ డే ను నామమాత్రంగా నిర్వహించకుండా సంబంధిత అధికారులు షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో పర్యటించి అందరు అధికారులు హాజరై ప్రజలకు హక్కులపై అవగాహణ కల్పించాలి. పై అంశాలపై వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు.ఈ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని కోరడం జరిగింది. ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య మాదిగ, ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జిల్లా నాయకులు బండారి శివశంకర్ మాదిగ,అకారపు లక్ష్మీనారాయణ మాదిగ, గంధమల్ల భిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## యోగాసనాలు ఆరోగ్యకరమైన జీవన విధానాలకు ప్రతిరూపాలు

● యూనిటీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం రాయగిరి పరిధిలో యూనిటీ ఫార్మసీ కాలేజ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యోగ ఆసనాలు వేశారు . ఈ సందర్భంగా యూనిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ యోగ అనేది ఒక మహోన్నత సాధనం అని ప్రతి రోజు ప్రతి ఒక్కరూ యోగ , ధ్యానం చేయాలని అలా చేస్తే జీవిత కాలం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు . అందరికి యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌ను సన్మానించి పలు సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన భూక్య సంతోష్ నాయక్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల మరియు షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో కలిసి అంబేద్కర్ ఫోటో శల్వతో సన్మానించి జిల్లాలోనీ గ్రామాల్లో తండాల్లో ఉండే పాఠశాలలో నాణ్యమైన వసతులు నాణ్యమైన విద్య మరియు గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అదేవిధంగా ములకలపల్లి రెవిన్యూ పరిధిలో 92 సర్వే నంబర్ గల భూమి సమస్యను పరిష్కరించాలని, ఎస్సీ, ఎస్టీ కేసు పరిష్కరించాలని, పలు ఎస్సీ, ఎస్టీ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సమస్యలను కలెక్టర్ ఆధ్వర్యంలో పరిష్కరించబడతాయని హామీ ఇవ్వడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు , ఎస్టి కమిషన్ మెంబర్ రాంబాబు నాయక్, డిఆర్డివో నాగిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ , ఆర్డీవో ,రాజనాయక్, బూసి మహేష్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూల్స్‌లో ఉపాధ్యాయుల నిర్లక్ష్య ధోరణి

● స్పందించని మండల విద్యాధికారులు

● (ఎమ్ఈఓ) వెంటనే స్పదించి విద్యార్థులకు న్యాయం చేయాలి...




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 21:** ఎస్ఎఫ్ఐ రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వద్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎఫ్ఐ ఆఫీస్ పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది.ఒక పక్క ప్రైవేట్ స్కూల్స్ లో ఫీజ్ లా దోపిడీతో పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తుంటే మరో పక్క ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో మూత్రశాలలు కడిగిపిస్తున్నారు విద్యార్థులకు చదువు అధించాల్సిన ఉపాధ్యాయులే ఈ విధంగా వారి బాధ్యత మరిచి ప్రవర్తిస్తున్న పరిస్థితి...నేరేలపల్లి విల్లేజ్ లో విద్యార్థులతో ఉపాధ్యాయులు మూత్రశాలలు కడిగిపిస్తే పట్టిగడ్డ టీచర్ లు మాత్రం మేము మ్ తక్కువ అని 7 మంది ఉపాధ్యాయురాలు తమ విధులకు సెలవు పెట్టి మరి వారి యొక్క సొంత అవసరాలకి వెళ్లారు....అయినప్పటికీ, ప్రభుత్వ బడులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. వీటిలో మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల లేమి, నాణ్యమైన విద్యా పద్ధతుల లోపం మరియు నిధుల కొరత ప్రధానమైనవి. చాలా ప్రభుత్వ బడుల్లో తగిన గదులు, శుభ్రమైన తాగునీరు, మరుగుదొడ్లు, లైబ్రరీలు మరియు ల్యాబ్‌లు లేకపోవడం ఒక సాధారణ సమస్య. ఇంకా, ఉపాధ్యాయుల శిక్షణ మరియు నియామక ప్రక్రియలో లోపాలు విద్య నాణ్యతను దెబ్బతీస్తున్నాయి... మరో పక్క విద్యా బుద్దులు చెప్పాల్సిన గురువువులు వారికీ సహకరించడం లేదు ఇలా అయితే పేద విద్యార్థులు ఎలా చదువుకుంటారు.. వారు ఉన్నత స్థానాలకు ఈ విధంగా వెళ్తారు అని మేము అధికారులను ప్రశ్నిస్తున్నాము యస్ ఎఫ్ ఐ టౌన్ కార్యదర్శి శివ శంకర్, తరుణ్, వినయ్, అశోక్ పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే లక్ష్యం

● ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బిర్లా ఐలన్న

● చౌక్ల తండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం చౌక్ల తండా పిర్యా తండా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణానికి ముగ్గులు పోసి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుస్తాపూర్ తాజామాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భూక్యా రాజారాం నాయక్, మాజీ వార్డు మెంబర్ భూక్య మధు నాయక్, భూక్యా మాగత్య నాయక్, పిక్ల నాయక్, పంచాయతీ కార్యదర్శి మరియు కారోబార్ గ్రామస్తులు పాల్గొన్నారు



## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించిన సౌత్ సెంట్రల్ రైల్వే

**తొలి అక్షరం/కాజీపేట:** సౌత్ సెంట్రల్ రైల్వే ఇన్స్టిట్యూట్ కాజీపేట కమిటీ ఆధ్వర్యంలో రైల్వే కమ్యూనిటీ హాల్లో ఉదయం 6:30 నిమిషాల నుండి 7:30 నిమిషాల వరకు దాదాపు 60 మంది రైల్వే కార్మికులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ సీనియర్ లోకో పైలెట్ అరుణ్ మాట్లాడుతూ యోగా వలన మానవాళికి జరిగే మేలును ఆయన తెలియజేస్తూ నిత్యం సూర్యోదయానికి ముందు నీ నిద్రలేచి కాలకృత్యాల అనంతరం యోగ నిర్వహించాలని దీనివల్ల చురుకుగా ఉంటామని అనారోగ్యం దరిదాపులకు కూడా రాదని అన్నారు. కమిటీ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ ఎం.రాజయ్య, ట్రెజరర్ జి.రాజేశ్వరరావు, దరావత్ రఘు, కమిటీ సభ్యులు పి. ప్రశాంత్, రవి కిరణ్ పాల్గొన్నారు.

## 26న జరిగే సిపిఐ 18వ మండల మహాసభలను జయప్రదం చేయండి

– సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 21:** 26న మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో జరిగే సిపిఐ 18వ మండల మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేసారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా తెలిపారు. ..ఈ మహాసభలు సిపిఐ పార్టీని బలోపేతం చేయడానికి, ప్రజాసమస్యలపై నిర్మాణాత్మక పోరాటాలు చేయడానికి దోహద పడతాయని అన్నారు. కరపత్రం విడుదల చేసిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, రెబ్బసు రాములు, ఊట్కూరి. భగవంత, శివరాత్రి సమ్మయ్య, గంగాపురం వెంకటయ్య, వీరమళ్ళ ముత్తయ్య, శ్రీరామోజు నర్సింహ్మా చారి ఊట్కూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం రోజున తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించీ తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి, మలి దశ ఉద్యామానికీ సిద్దాంతకర్తగా నిలిచిన ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించినారు.

## ఆర్థిక సహాయం అందజేసిన యషీల్ గౌడ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన ఉడుత వెంకటేష్-లావణ్యఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్రచికిత్స (ఆపరేషన్) చేయించుకున్నారు. శనివారం రోజున వారి ఇంటికి వెళ్లి పరామర్శించి రూ. 20వేలు ఆర్థిక సహాయం అందజేసిన చేసిన టిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశీల్ గౌడ్. వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షులు ముల్లె నాగేంద్రబాబు,బి ఆర్ ఎస్ గ్రామశాఖ కార్యదర్శి మద్రి వెంకటేశం,యూత్ అధ్యక్షులు వినయ్ కుమార్,మచ్చ కాశీనాథ్, బరిగే నరేష్,అరముల్లా నర్సింహ, గణేష్,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



# మార్పు మనతోనే సాధ్యం.... అది యోగాతో మొదలుపెట్టండి

**● ప్రపంచం మొత్తాన్ని వసుదైక కుటుంబంలా మార్చేదే యోగ ● యోగ మన జీవితంలో ఒక భాగంగా చేసుకోండి.... ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● యోగాతోనే మన ఆరోగ్యం పదిలం ● ప్రపంచం మొత్తానికి యోగ అందించిన ఘనత భారతీయులదే ● యోగాను విశ్వవ్యాప్తం చేసిన యోగా గురువు రాందేవ్ బాబాకు ప్రత్యేక ధన్యవాదాలు.... నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ● యోగాకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు ● అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పతంజలి యోగా సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● యోగా కార్యక్రమంలో పాల్గొన్న భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అందే బాబయ్య ● షాద్ నగర్ పట్టణంలో యోగా శిక్షణ ఇస్తున్న గురువర్యులు అందరికీ అభినందనలు, ధన్యవాదాలు**





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 21:** కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహాపురుషులవుతారు అన్నట్లుగా సాధన చేస్తే మనిషికి కాదేది అసాధ్యం అని షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో గల పతంజలి యోగ సెంటర్లో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అందే బాబయ్య లు కూడా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం గావించి యోగ దినోత్సవ కార్యక్రమాలలో పాల్గొని యోగ శిక్షకులు చూయించిన విధంగా పలు యోగాసనాలు వేశారు. అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ....యోగ అనేది ప్రతి మనిషికి ఎంతో అవసరమని, అది ఒక సాధన లాగా కాకుండా ప్రతి మనిషి జీవితంలో భాగంగా చేసుకుని అలవాటు చేసుకున్నప్పుడే మన శరీరం సంపూర్ణ ఆరోగ్యంగా తయారవుతుందని, ఆత్మస్థైర్యం పెరుగుతుందని, మానసికంగా ఎంతో ఎత్తుకు ఎదుగుతామని, లోభము మధము మాత్సర్యము అనే గుణాలకు దూరంగా ఉండి ఒక క్రమశిక్షణ గల మనిషిగా సమాజంలో పరిపూర్ణ అభివృద్ధి చెందుతామని, ప్రతి ఒక్కరూ యోగ సాధన చేసి కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అని సమాజానికి చాటి చెప్పేలా ప్రతి ఒక్కరు సాధన చేయాలని ఆయన కోరారు. యోగా అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు కూడా పూర్తిగా అందిస్తారని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాబోవు తరాలలో కూడా మన దేశం శాంతి సామరస్యంగా ఉండాలంటే యువతలో యోగా శిక్షణ చాలా అవసరమని, అందుకొరకై యోగా శిక్షకులు యువతను ప్రోత్సహించాలని యోగ శిక్షకులను కోరారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆనందంతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం మొత్తాన్ని వసుదైక కుటుంబం అని చాటి చెప్పే యోగా మన భారతీయులకు గర్వకారణం అని అన్నారు. యోగ అంటే మనం ఎక్కడో అడవుల్లో ముక్కులు మూసుకుని కళ్ళు మూసుకుని తపస్సు లాంటిది అనే భావన నుండి పూర్తిగా జనజీవనంలోకి తీసుకువచ్చి ప్రతి ఒక్కరూ యోగ చేయాలని నిత్య సంకల్పంతో, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని భారతదేశంలో యోగాకు విస్తృత ప్రచారం నిర్వహించిన రాందేవ్ బాబాకు మనము ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకోవాలని అన్నారు, భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితిలో యోగా గురించి వివరించి 2015 జూన్ 21 తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవడానికి ప్రపంచంలో యోగాకు, భారతీయతకు స్థానం కల్పించడంలో అద్భుత పాత్ర పోషించిన నరేంద్ర మోడీ భారత ప్రజలందరికీ మరియు ప్రపంచ ప్రజలందరికి అభినందనీయుడని ఆయనకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వసుదైక కుటుంబంలో మనతోపాటు పశు పక్షులు జీవరాశులు, వృక్షాలు అన్ని భాగమవుతాయి కాబట్టి వాటిని రక్షించుకునే బాధ్యత కూడా మనపైనే ఉందని యోగ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటువాటిని సంరక్షించాలని, రేపటి తరానికి మనం ఇచ్చే కానుక ఇదేనని అందరికీ వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమ్మకు వందనం అనే పేరుతో ఇచ్చిన పిలుపు మేరకు మనం మన మాతృమూర్తుల కొరకై ప్రతి ఒక్కరం ఒక్కొక్క చెట్టు నాటాలని ప్రకృతిని సంరక్షించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. సమతుల్యమైన జీవన విధానానికి యోగ ఉపయోగపడుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ యోగా శిక్షణను ప్రతిరోజు సాధన చేయాలని, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలని ఆయన అందరినీ కోరారు. ప్రపంచ యోగ దినోత్సవం ఏర్పడి 11 సంవత్సరాలు అవుతున్న తరుణంలో మన షాద్నగర్ లో కూడా 11 సెంటర్లను యాక్టివ్ గా నడపాలని ఆయన అందరిని కోరారు. యోగా దినోత్సవం సందర్భంగా యోగా గురువులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవ కార్యక్రమంలో పలువురు యోగా శిక్షకులు, మహిళలు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ బిజెపి నాయకులు, కార్యకర్తలు, మరియు కాలనీవాసులు పాల్గొని యోగా ప్రశిక్షకులు చూయించిన విధంగా యోగాసనాలు చేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



## తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని కలిసిన నాయకులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్21:** యాదాద్రి భువనగిరి జిల్లాకు విచ్చేసిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ని మర్యాదపూర్వంకగా కలిసి శాలవతో సత్కరించడం జరిగింది మరియు జిల్లా కలెక్టరేట్ ఆఫీసులో ఎస్సీ ఎస్టీల వివిధ సమస్యల మీద పరిష్కరించు కోవ డం కోసం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది భాగంగానే వివిధ సమస్యల మీద వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## టౌన్ సీఐని మర్యాద పూర్వకంగా కలిసిన మోకు దెబ్బ జిల్లా కమిటీ

**- మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 21:** మహబూబాబాద్ టౌన్ సీఐగా బాధ్యతలు తీసుకున్న మహేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన మహాత్మా జోతి బా పూలె నేషనల్ అవార్డు గ్రహీత, గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్,తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్,జెరిపోతుల వెంకన్న గౌడ్ , ప్రధాన కార్యదర్శి, మాజీ సర్ప, మాజీ వైస్ ఎంపీపీ, పెద్ది వెంకన్న గౌడ్ , మడత వెంకన్న గౌడ్, కందుకూరు వేంకటాద్రి, బిసి సంక్షేమ సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలు చెన్నూరి విజయ లక్ష్మి పాల్గొన్నారు.ద

## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహావిష్కరణ

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 21:** తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన యోధుడు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహావిష్కరణ శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలో ఆవిష్కరించడం జరిగింది. టి పి టి ఎఫ్ నాయకులు మైస శ్రీనివాసులు, తెలంగాణ ఉద్యమకారుడు, దళిత రత్న అవార్డు గ్రహీత నీలేష్ రాయ్, బూర్ల ప్రభాకర్, దాసరి రావిష్, మేడి వెంకన్న, కాసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే చోటు నాలెడ్జ్ సెంటర్ మాత్రమే...

**● బక్కి వెంకటయ్య, ఎస్సీ, ఎస్టీ కమీషన్ రాష్ట్ర చైర్మన్ం ● సామాజిక పరివర్తన కోసం పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కృషి అభినందనీయం**

**● డాక్టర్ రియాజ్, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ ● పూలే అంబేద్కర్ చిత్ర పటాలకు చైర్మన్ తో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** మహనీయుల చరిత్రలను భవిష్యత్ తరాలకు అందించే చోటు నాలెడ్జ్ సెంటర్ మాత్రమే అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక వెటర్నరీ శాఖ సమావేశ హాల్లో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి పూలే అంబేద్కర్ చిత్రప తాలకు పూలమాలలు సమర్పించిన అనంతరం మాట్లాడుతూ మహనీయులు జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ ల సామాజిక ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. భువనగిరిలో ఏర్పాటు చేసిన పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ తన కార్యక్రమాల వల్ల భవిష్యత్ తరాలకు మంచి విజ్ఞానాన్ని అందివ్వాలని ఆకాంక్షించారు. సమాజంలో విజ్ఞానం ద్వారా మాత్రమే సామాజిక అంతరాలు ఛేదించవచ్చాన్నారు. రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ సమాజంలో సామాజిక పరివర్తన తీసుకురావడం కోసం కృషి చేస్తున్న పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కృషి అభినందనీయమని, ఆపేరుతో నాలెడ్జ్ సెంటర్ నడపడమే గొప్ప ఆలోచన అని అన్నారు. చదువు వల్ల మాత్రమే ఉన్నత భవిష్యత్ ఉంటుందని ప్రతీ ఒక్కరూ దినపత్రికలు చదవాలని దీనివల్ల విజ్ఞానం అందుతుందని అన్నారు.గౌతమ బుద్ధుడి కాలం నుండి జ్ఞానాన్ని విశ్వవ్యాప్తం అయిందని, ప్రతీ పౌరుడికి సామాజిక స్పృహ ఉండాలని అది పుస్తక పఠనం ద్వారా సాధ్యమవుతుంది అన్నారు. ఇలాంటి నాలెడ్జ్ సెంటర్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుకు కృషి జరగాలని అన్నారు. ప్రతీ విషయంలోను సమగ్ర అవగాన ఉంటే సమాజంలో ముందుకు వెళ్ళడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు.జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తే మాట్లాడుతూ ఇలాంటి నాలెడ్జ్ సెంటర్లను ప్రోత్సహించేందుకు తప్పకుండా సహకారాన్ని అందిస్తామని ప్రాధమికంగా వెంటనే నాలెడ్జ్ సెంటర్ కి దినపత్రికలు అందించే ఏర్పాటు చేస్తామని అన్నారు. నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు బానోతు భాస్కర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో సీనియర్ జర్నలిస్ట్ ఎస్ మల్లారెడ్డి. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ లు ప్రసంగించారు. భువనగిరి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కనకుంట్ల శ్రీరేఖ బాబురావు, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, సంతోషిమాత దేవాలయ కమిటీ మెంబర్ నాగరం శంకర్, మాజీ కౌన్సిలర్ బట్టుపల్లి అనురాధ సందేశాలు ఇచ్చారు. నిర్వాహకులు, స్వరూప, సురుపంగ శివలింగం, దొడ్డి యాదగిరి, బొట్ల రమేష్, నాయకులు ఇటుకల దేవేందర్ మాదిగ, మేడి కోటేష్, రాము, అందే సాయి, రమేష్ కోటి , ఎస్. జైపాల్, డిటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం. సత్తయ్య, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, నర్సింహ నాయక్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

## ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న రేడియాలజిస్ట్ డాక్టర్ దంతూరి పాండు గౌడ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** హైదరాబాదులోని నోవా హెటల్ సుమన్ టీవీ డాక్టర్స్ 2025 అవార్డు కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన ఎస్ ఎల్ ఎన్ ఎస్ డయాగ్నొస్టిక్ స్కాన్ సెంటర్ మరియు ఫిటల్ ఇమాజింగ్ డాక్టర్ దంతూరి పాండు గౌడ్ కు ఉత్తమ డాక్టర్ ( రేడియాలజిస్ట్ ) అవార్డును ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అవార్డు అందజేశారు.అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ దంతూరి పాండు గౌడ్ మాట్లాడుతూ వైద్య వృత్తి దైవంగా భావిస్తూ రోగులకు అందుబాటులో ఉంటు24గం, 365రోజులు వైద్య సేవలు అందిస్తున్న ఏకైక స్కానింగ్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దయాగ్నొస్టిక్ స్కానింగ్ సెంటర్ మరియు సిటీ స్కాన్ సెంటర్ అన్నారు. వచ్చిన రోగులకు తన సమస్యను స్కానింగ్ మిషన్లో చూపిస్తూ క్లుప్తంగా వివరిస్తూ తెలియజేస్తమని,రెండున్నర సంవత్సరాలుగా 24 గంటలు,ఏ ఒక్క రోజు కూడా తన సేవలు నిలిపివేయలేదని తెలిపారు. దానికి గాను సుమన్ టీవీ డాక్టర్స్ 2025 అవార్డును ఉత్తమ డాక్టర్(రేడియోలోజిస్ట్) అవార్డు అందజేశారని తెలిపారు.నాకు ఉత్తమ డాక్టర్ అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు. నాకు సహకరించిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పలువురు డాక్టర్స్ శుభాకాంక్షలు తెలిపారు.



## యోగతోనే మానసిక శాంతి లభిస్తుంది

**● చెస్ అకాడమీ నిర్వాహకుడు వానరసి జగన్**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని షాద్ నగర్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెస్ అకాడమీ శిక్షకుడు వానరసి జగన్ పర్యవేక్షణలో విద్యార్థులు యోగాసనాలు సాధన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యోగాసనాలు శారీరకంగా గట్టితనాన్ని, ధ్యానం మానసిక శాంతిని ఇస్తాయి. చదరంగం వంటి మానసిక క్రీడలలో విజయం సాధించాలంటే శరీరం మనం సమతుల్యతలో ఉండాలి. యోగా ద్వారా విద్యార్థులు ఆటలతో పాటు చదువుల్లోనూ మెరుగైన ప్రతిభ కనబరుస్తారు, అని వివరించారు.ప్రతి విద్యార్థి యోగా సాధనను నిత్యం భాగంగా చేసుకోవాలని కోరిన ఆయన, ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల వికాసానికి దోహదపడతాయి. వారిలో మానసిక బలం పెరిగి పోటీ పరీక్షలలోను, జీవితంలోను విజయం సాధించగలుగుతారని అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులందరికీ, చెస్ క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



# సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో ఘనంగా కామ్రేడ్ వేముల మహేందర్ 4వ వర్ధంతి

**● మోడీ పాలనలో వ్యవసాయ కార్మికులకు, పేదలకు, కౌలు రైతులకు రక్షణ లేదు ● మోడీ పాలనలో ఉపాధి హామీకి నిధుల కోత, కార్పొరేట్ శక్తులకు మోత ● మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం ● అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పిలుపు**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** మోడీ ఆర్థిక విధానాలవల్ల, వారి పాలనలో వ్యవసాయ కార్మికులు, పేదలు, కవులు రైతులు 60 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వారికి రక్షణ లేదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ ఆరోపించారు. ఉపాధి హామీకి నిధులు కోత పెట్టి కార్పొరేట్ శక్తులకు మాత్రం పెద్ద ఎత్తున సబ్సిడీలు ప్రకటించారని విమర్శించారు. ఈ మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు కార్మికులు రైతాంగము సంఘటితంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.శనివారం వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ 4వ వర్ధంతి సందర్భంగా మహేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించిన అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో " వ్యవసాయ కార్మికులు, ఉపాధి – పాలకుల వైఖరి " పై నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా వెంకట్ పాల్గొని మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే యోగ ఒకటే కాదని ప్రజలందరికీ తినడానికి పోషక హారము ఉండాలని, ప్రభుత్వం పౌష్టికమైన హారము అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పేదలకు పనిచేసి బతకడానికి పని దొరకడం లేదని సరైన హారం లేదని దీనితో అనేక మంది పేదలు అనారోగ్యాలకు గురై చనిపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని, గత సంవత్సరం దేశవ్యాప్తంగా 380 కోట్ల పని దినాలు ఉంటే ఈ సంవత్సరం 280 కోట్ల పరిధినాలకు కుదించారని అన్నారు. ఉపాధి హామీ ఎత్తివేతకు మోడీ చేస్తున్న కుట్రలను వ్యవసాయ కూలీలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రోజురోజుకు దేశంలో ప్రజలకు కొనుగోలు శక్తి పడిపోతుందని నిత్యవసర వస్తువుల వినియోగంలో 100 దేశాల కన్నా మన దేశం వెనుకబడి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. మోడీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొత్త కొత్త విధానాలతో మచ్చిక చేసుకుని భారత దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. మతం పేరుతో జనం మోడీ ప్రభుత్వానికి అణిగి మణిగి ఉండాలని చూస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ విధానాల వల్ల భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, లౌకిక తత్వానికి ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వామపక్షవాదులు, లౌకిక శక్తులు, ప్రజాతంత్ర వాదులు సంఘటితంగా ఐక్యంగా పోరాటాలను ఉధృతంగా కొనసాగించాలని వెంకట్ పిలుపునిచ్చారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 1 కోటి 50 లక్షల ఎకరాల మిగులు భూములు ఉన్నాయని ఆ భూములన్నింటినీ భూమి లేని ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత వహించగా, ఇంక ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, గంగదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, గుంటోజు శ్రీనివాసాచారి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, మండల కార్యదర్శి కల్లూరి రామచంద్రం,ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రాధారపు మల్లేశం,సిలివేరు ఎల్లయ్య, బొజ్జ బాలయ్య, గాడి శ్రీను, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కొండపురం యాదగిరి,బోయ యాదయ్య, మానే సాలయ్య, చింతకాయల నర్సింహ, పద్మ ,అంజయ్య, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మైసోల్ల నరేందర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండే కిష్టయ్య, కొండూరు సత్తయ్య, కల్లూరి ముత్యాలు, ఏటెల్లి నరసింహ,తదితరులు పాల్గొన్నారు.



# పిడిఎస్ బియ్యం పట్టివేత

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 21:** తేది 19.6.2025వ తేదీన జిల్లా పౌరసరఫరాల శాఖ మహబూబాబాద్ కు అక్రమంగా ప్రజా పంపిణీ సంబంధించిన బియ్యాన్ని కార్డ్ హోల్డర్ దగ్గర కొంతమంది మధ్యవర్తులు కొనుగోలు చేసి దాన్ని అక్రమంగా నల్ల బజారుకు దారి మళ్లిస్తున్నారననే నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారి వారి సిబ్బంది గార్ల పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి ఫిర్యాదు చేశారు. అలాగే ఈ మధ్యవర్తులులు ఎవరైతే ఉన్నారో వారు ఖమ్మం జిల్లా కారేపల్లికి సంబందించిన వారిగా తెలిసింది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే బియ్యాన్ని కార్డు దారుల ద్వారా కొనుగోలు చేస్తున్నారని తెలిసి గార్ల పోలీస్ స్టేషన్ వారు ప్రత్యేక ద్వారా శనివారం పోలీసు వారు, జిల్లా పౌరసరఫరాల అధికారి వారి సిబ్బంది చాకచక్యంగా గార్ల మండలం సూర్యతండ లో భూక్య గంగ భర్త వెంకట్ రాం ఇంటి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసు శాఖ, పౌరసరఫరాల శాఖ వారు పట్టుకున్నారు. పోలీసులు వస్తున్న సమాచారాన్ని పసిగట్టి అక్రమార్కులు తప్పించుకున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకొని ఎం. ఎల్. ఎస్ పాయింట్ కి తరలించారు. బాధ్యులైన భూక్య గంగా భర్త వెంకట్ రాం పై కేసు నమోదు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దీనిపై సమగ్ర నివేదిక జిల్లా కలెక్టర్ కి అందించి వారి ఆదేశాల మేరకు శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఇందులో జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేం కుమార్, డి టీ రమేశ్, ఎ.ఎస్.ఐ రవీందర్, ఎం.డి సిరాజ్ పాషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు గ్రామాలలో విస్తరించాలి: జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు గ్రామీణ ప్రాంతాలలో విస్తరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఎం హనుమంతరావు అన్నారు. శనివారం భువనగిరిలో రెడ్ క్రాస్ జిల్లా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోనీ యువతను రక్తదానం చేయించడంలో ప్రోత్సహించాలని, విరివిగా రక్తదానాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. యోగ ప్రతి వ్యక్తికి ఎంతో అవసరం. నేడున్న పరిస్థితుల్లో యోగా ప్రతి ఒక్క వ్యక్తికి అవసరమని డిసిపి అక్షాంశ్ యాదవ్ అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ భువనగిరి శాఖ రెడ్ క్రాస్ సంయుక్తంగా ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన యోగా కార్యక్రమాన్ని డిసిపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యోగా వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటు, మానసిక ప్రశాంతతో జీవించవచ్చునని పేర్కొన్నారు. భారతదేశంలో పుట్టిన యోగ నేడు ప్రపంచ దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థులకు యువతకు యోగాపై అవగాహన కల్పించాలని కోరారు.జిల్లాలో రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు ఎంతో తోడ్పడుతున్నాయని చెప్పారు. రక్తదానాల పట్ల నేటి యువతకు అవగాహన కల్పించాలని సూచించారు.ఆర్ట్ ఆఫ్ లీవింగ్ భువనగిరి శాఖ, రెడ్ క్రాస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ నేటి యువత రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు. జిల్లా కార్యాలయానికి స్వచ్ఛందంగా తమ భవనాన్ని కేటాయించిన వివేరా హోటల్ సాధినేత సద్ది వెంకటరెడ్డికి ప్రత్యేకంగా సమావేశం కృతజ్ఞతలు తెలిపింది.ఈ సందర్భంగా అధిక రక్తదానం చేసిన దాతలను, అధిక సభ్యత్వం నమోదు చేసిన రెడ్ క్రాస్ ప్రతినిధులను, సేవా కార్యక్రమంలో తోడ్పాటు అందిస్తున్న ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల మహేందర్రెడ్డి, కోశాధికారి డి అంజయ్య, డివిజన్ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి పురుషోత్తం రెడ్డి, జిల్లా డైరెక్టర్లు డాక్టర్ శేక్.హమీద్ పాశ,కే ప్రభాకర్ రెడ్డి,ఎస్ ఎన్ చారి , ఎండి ఖలీల్ , జిల్లా కార్యదర్శి ఎస్పి ఉపేందర్ రావు,డివిజన్ కమిటీ సభ్యులు, ఐలేని రామిరెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు చింతా బాలయ్య, ఉప్పుల రవి, దుర్గం లక్ష్మణ్, మల్లేశం, భాస్కరరావు, గడ్డం శ్రీనివాస్,రెడ్ క్రాస్ జిల్లా పట్టణ ప్రతినిధులు, కందుల శ్రీనివాస్, కుకుటపు చంద్రశేఖర్, స్పందన, లావణ్య, వెంకాయమ్మ సిస్టర్, బండారు జయశ్రీ, కందుల శ్రీనివాస్, చింత పండు రాజు, తాళ్లపల్లి చంద్రశేఖర్,మహమ్మద్ జానీ,రత్నాపురం పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఇంటర్నేషల్ 320C ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 21:** ఇంటర్నేషనల్ యోగా దినోత్సవం సందర్భంగా కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ గవర్నర్ లయన్ వి. కృష్ణ ప్రసాద్, గెస్ట్ ఆఫ్ హానర్ లయన్ కళ్ళెం కృష్ణా రెడ్డి ఫస్ట్ డిస్ట్రిక్ట్ ఎలెక్టడ్ గవర్నర్, మాజీ 320 సి గవర్నర్ లయన్ భాస్కర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ సెక్రటరీ లయన్ సుఖేందర్ రెడ్డి, కేబినేట్ ట్రెజరర్ లయన్ రామారావు, మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, యోగా ట్రైనర్ లయన్ వెంకటేశ్వర రావు, కమలానగర్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రాజేశ్వరి పెంటయ్య గౌడ్, లయన్ గోపాల్ గౌడ్ తదితర లయన్ లీడర్లు పాల్గొన్నారు



# బీసీ మహిళలందరూ సామాజికంగా రాజకీయంగా ముందుకు రావాలి

**● ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలో రాసుమల్ల గూడలో, నాగులపల్లిలో బీసీ సేన మహిళా కమిటీల ఏర్పాటు**



**తొలి అక్షరం/ఫరూక్ నగర్, జూన్ 21:** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండల్ రాసుమల్ల గూడా గ్రామంలో మహిళా కమిటీ ఏర్పాటు మరియు రాసుమల్ల గూడా గ్రామంలో మహిళా కమిటీ ఏర్పాటు చేసిన ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ. బీసీ సేన ఆధ్వర్యంలో మహిళలు ముందుకు రావాలని ప్రతి గ్రామంలో మహిళా కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని ఫరూక్ నగర్ మండలంలో ప్రతిరోజు తిరుగుతూ మహిళలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి రాజకీయంగా సామాజికంగా ముందుకు రావాలని తెలియజేశారు. ముఖ్య అతిథిగా అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప, జిల్లా నాయకులు మేకల వెంకటేష్, అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలుబాస వరలక్ష్మి, నందిగామ మండల ఉపాధ్యక్షులు నరసింహులు, చౌదర్ గూడా మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్, షాద్ నగర్ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్ మరియు గ్రామ మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.రాసుమల్లెగూడ మహిళా కమిటీ అధ్యక్షురాలుగా నత్తి శివ లీల, ఉపాధ్యక్షులుగా సి రమాదేవి, ప్రధాన కార్యదర్శి సంపంగి శ్యామలమ్మ, కార్యదర్శి చెవుల నరసమ్మ, సహాయ కార్యదర్శి ఫిరంగి నిర్మల, కోశాధికారిమునగపాటి పద్మమ్మ, వనజ కిష్టమ్మ లను ఎన్నుకున్నారు.నాగులపల్లి మహిళా కమిటీ అధ్యక్షురాలు నందిమల్ల విజయలక్ష్మి ఉపాధ్యక్షురాలు బన్నీ లావణ్య, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి భాగ్యమ్మ, కార్యదర్శి చాకలి అంజమ్మ, సహాయ కార్యదర్శి అల్లి సంతోష, కోశాధికారి వడ్ల లక్ష్మి లు ఎన్నుకున్నారు. తదితరులు మహిళలు పెద్దలు పాల్గొన్నారు.



# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహ ఆవిష్కరణ



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 21:** కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జూన్ 21న ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ సమీపంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడినది .ఈ కార్యక్రమానికి కాళోజి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా ,వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను రేకెత్తించిన వారిలో ప్రొఫెసర్ జయశంకర్ ప్రథముడు అని, తన యొక్క రచనల ద్వారా భావ వ్యాప్తిని తెలంగాణ ప్రజలలో రగిలించి ఉద్యమ తీవ్రతను పెంచడంలో సఫలీకృతుడైనాడు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలకులు జయశంకర్ గారిని ,వారి సిద్ధాంతాలను మరిచిపోయినట్లుగా అనిపిస్తుంది .తెలంగాణలో రాబోయే తరం జయశంకర్ రచనలను, సిద్ధాంతాలను గుర్తుపెట్టుకోవాలని, ఆచరించాలని ఈ బస్టాండు ప్రాంతాన్ని జయశంకర్ జంక్షన్ గా నామకరణం చేశారు. ప్రజలందరూ ఈ ప్రాంతాన్ని జయశంకర్ జంక్షన్ గా పిలవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ,వైస్ ఛైర్మెన్ మార్నేని వెంకన్న, ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ నెహ్రూ, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య ,కోశాధికారి సోమ విష్ణువర్ధన్ , సలహాదారులు మైస నాగయ్య, టిపిజెఎసి నాయకుడు మైస శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తెలంగాణ ఉద్యమకారుడు మహమ్మద్ ఫరీద్ ,వహీద్, శంతన్ రామరాజు ,ఆరుద్ర పరమాత్మ చారి, టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా అధ్యక్షులు బలాస్తీ రమేష్, రాచకొండ ఉపేందర్ పి ఆర్ టి యు నాయకుడు హల్యానాయక్ ,డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ రాజు, ఎంఆర్పిఎస్ నాయకుడు సోమారపు వీరస్వామి, బాలికల కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం, వాకర్ ఇంటర్నే షనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కూరాకుల భారతి, పిట్టల రాము, కోటా సుధాకర్ ,పెద్ది వెంకన్న , సైదులు రెడ్డి,నట్టె రవి, దుగ్గి గోపాల్ ,జానీ ,వెంకట్ నాయక్, గోనే శ్యామ్ రావు , పెండ్లి అశోక్ ,వి.శ్రీనివాస్ , మద్దెర్ల రాజన్న ,మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .





## సమ్మర్ కోచింగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం

**● అండర్ 19, అండర్ 14 అండర్ 16, క్రికెట్ క్రీడాకారులకు టోర్నమెంట్ నిర్వహించిన ఎంసీఏ... ● మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 21:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్ సి ఏ ఆధ్వర్యంలో వరంగల్ డిస్టిక్ క్రికెటర్ అసోసియేషన్ డబ్ల్యు డి సి ఏ సహకారంతో గత నెల రోజులుగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ముగింపు రేపు జరుగుతుందని క్రీడాకారులు పాల్గొని జయప్రదం చేయగలరని మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ అన్ని టోర్నమెంట్స్ లో అండర్ 14 అండర్ 16 అండర్ 20 అండర్ 23 వివిధ టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచిన వారికి రేపు పురస్కారాలు అందజేయబడుతుందని బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి తెలిపార ఈ సందర్భంగా ఈరోజు నిర్వహించిన అండర్ 12 అండర్ 14 అండర్ 16 క్రీడాకారులకు టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల రోజులపాటు క్రీడాకారులకు దగ్గరుండి సహాయ సహకారాలు అందించిన కోచ్ మెతుకుమార్, సహాయ కోచ్ తోట వినయ్ కుమార్ ,మెంటల్ అయిలీ సంతోష్ వీరితోపాటు క్రీడాకారులు అందరూ పాల్గొనాలని బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు.

## యాదగిరిగుట్టకు ప్రత్యేక బస్సులు: డిపో మేనేజర్




**తొలి అక్షరం/గోదావరిఖని: జూన్21:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ వైస్ చైర్మన్ అండ్ ఎండి ఆదేశానుసారం ఒకరోజు ప్రత్యేక టూర్ ప్యాకేజీ వివరాలను శనివారం గోదావరిఖని డిపో మేనేజర్ నాగభూషణం వెల్లడించారు. ఇందులో భాగంగా ఒక సూపర్ లగ్జరీ, ఒక రాజధాని బస్సు ను ఈ నెల 27శుక్రవారం ఉదయం 5.00 గంటలకు బయలుదేరి, యాదగిరిగుట్ట, స్వర్ణగిరి మందిరాల దర్శనం కొరకు బయలుతెరుతాయని అన్నారు. భక్తుల దర్శనం అనంతరం తిరిగి రాత్రి 10గంటలకు గోదావరిఖని చేరుతుందని తెలిపారు. ఈ సర్వీస్ లలో ప్రయాణానికి ఒక్కరికి సూపర్ లగ్జరీకి 1100 రూపాయలు, రాజధానికి 1400 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని ప్రజలు, ప్రయాణికులు, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వామివారి కృపకు పాత్రులుకావాలని డిపో మేనేజర్ ఆకాంక్షించారు. మరిన్ని వివరాలకు 7382847427, 7013504982 నంబర్ ను సంప్రదించాలని అన్నారు.

## చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలు ఆటవిడుపు..!

**తొలి అక్షరం/గోదావరిఖని: జూన్21:** అంగన్వాడి బడిబాటలో భాగంగా శనివారం 35, 36వ డివిజన్లో చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. తిలక్ నగర్ 1,2,3 అంగన్వాడి టీచర్లు పద్మ ప్రేమలత మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధి అంగన్వాడి కేంద్రాల్లోనే సాధ్యమని అన్నారు 2:30 నుండి 5 సంవత్సరాలలో వయసు గల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు అలాగే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ఆట పాటలతో పాటు సృజనాత్మక పెంపొందించే విధంగా విద్యాబోధన ఉంటుందని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్య అందుబాటులో ఉందని సూచించారు ఆయాలు ప్రేమలత, పద్మ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో అందరికీ ఆరోగ్యం: అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 21:** యోగ సాధన ప్రతి ఒక్కరి జీవితం లో భాగం కావాలని, యోగా తోనే ఆరోగ్యంగా ఉంటారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో ఆయుష్ శాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగ దినోత్సవానికి ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్ బత్తిని, జిల్లా అధికారులతో కలిసి యోగ కార్యాక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి యోగ కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవించేందుకు యోగా గొప్ప మార్గమని, రోజూ కొన్ని నిమిషాలు యోగాకు కేటాయించడం ద్వారా ఎన్నో రకాల ఆరోగ్య సమస్యల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు సంకల్పం తీసుకొవాలని ప్రతి ఒక్కరూ వారి జీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని అన్నారు. యోగ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని... యోగ ఆసనాలు చేయడం వల్ల ఒత్తిడి తగ్గి..ఏకాగ్రత, రోగనిరోధక శక్తి కూడా పెంచుతుందన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్ బత్తిని మాట్లాడుతూ సమస్యలతో జీవనం సాగిస్తున్న తరుణంలో వాటిని అధిగమించేందుకు ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగా సాధన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనేక శారీరక,ఆరోగ్య ప్రయోజనాలను అందించే యోగ అందరి జీవితం లో ఒక భాగం కావాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం వేళలా కొంత సమయాన్ని కేటాయిస్తూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, యోగ చేయడం వలన పలు రకాల వ్యాధులు దరి చేరకుండానే ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లా అధికారులు, తదితరులతో కలిసి యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, డి.ఎస్.ఓ ప్రేం కుమార్, జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, నాచురోపతి డాక్టర్ యశస్విని,డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ శ్రావణ్ కుమార్,యోగా ఇన్స్ట్రక్టర్ డాక్టర్ హేమ సుందర్,ప్రియాంక, లావణ్య, కమల్, అనిల్, డిప్యూటీ మాస్ మీడియా కో.ఆర్డినేటర్ కొప్పు ప్రసాద్, జిల్లా సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ రైతుల సమస్యలు పరిష్కరించాలి






**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 21:** కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఖరీఫ్ రైతులు నేడు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చంద్రన్న అన్నారు.అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధమ మహాసభ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం సాగు రైతులకు పంట రుణాలు అందించాలని, ఎకరాకు ఆహార పంట 25000 వాణిజ్య పంటలకు 35000 బ్యాంకు రుణం అందించాలని ఆయన కోరారు. కిసాన్ ఫసల్ బీమా యోజన, పంటల ఇన్సూరెన్స్ పథకాలను ప్రభుత్వాలే ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ చేయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో పోడు భూములను సాగు చేసుకుంటున్న ఆదివాసి గిరిజన దళిత ఇతర పేదలకు పట్టాలు ఇవ్వాలని, వారిపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని ఆయన అన్నారు.రైతు భరోసా 10 ఎకరాల రైతు వరకు ఇవ్వాలని, రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని ఆయన కోరారు. జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక అనంతరం 15 మందితో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు పూనెం ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఊడుగుల రాములు పల్లెల పాపారావు ప్రధాన కార్యదర్శి ఆవుల కట్టయ్య.. సహాయ కార్యదర్శులుగా ఈక బిక్షం ఈరెల్లి కొమురయ్య కోశాధికారిగా జక్కుల యాకయ్య కార్యవర్గ సభ్యులుగా ములుకూరి జగ్గన, బొమ్మగాని ఎల్లయ్య గద్దల వెంకటయ్య కురుసం రంగయ్య కంగాల పాపయ్య ముద్రపోయిన కొమ్మాలు కావట్టి రమేష్ తుపాకుల వెంకన్న లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అనంతరం జిల్లా కార్యదర్శి ఆవుల కట్టయ్య రైతాంగ సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టగా చర్చించి ఆమోదించారు. 1)నకిలీ విత్తనాలు ఎరువులు పురుగు మందులను అరికట్టాలి. 2)10 ఎకరాల వరకు రైతు భరోసాలు ప్రతి రైతుకు అందించాలి రెండు లక్షల రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలి. 3) వ్యవసాయ మార్కెట్ల ప్రైవేటీకరణను ఆపాలి. 4) పత్తి కొనుగోలులో రైతులకు నష్టం కలిగించే నూతన విధానాన్ని ఉపసంహరించాలి. 5) పోడు రైతులకు పట్టాలి ఇవ్వాలి రైతంగంపై పెట్టిన ఆక్రమణ కేసులు ఎత్తివేయాలి. 6) జులై 9న గ్రామీణ భారత్ బంద్ విజయవంతంకై విస్తృత ప్రచారాన్ని సాగించాలి. 7) 55 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పెన్షన్ 5000 ఇవ్వాలి. 8) రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలి ఇంకా తదితర తీర్మానాలను మహాసభ ఆమోదించింది.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..!



**తొలి అక్షరం/గోదావరిఖని: జూన్21:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా–1 గోదావరి కళాప్రాంగణం, జిఎం కాలనీలో శనివారం సాముహిక యోగా కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఆర్జీ–1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సాముహిక యోగ ప్రారంభించారు. జిఎం మాట్లడుతూ.. అర్జీ1లో తొలిసారిగా ఇంత మందితో సాముహిక యోగ కార్యక్రమం నిర్వహించటం ఇదే తొలిసారి అని సుమారు 875 మంది పైచిలుకు మంది హాజరుకావటం జరిగిందన్నారు. గనులు డిపార్ట్మెంట్ లలో కలిపి మొత్తం ఈరోజు 1763 మందితో ఇంత పెద్ద మొత్తంలో సింగరేణి ఉద్యోగులకు, సూపర్ వైజర్స్, అధికారులు, యునియన్ ప్రతినిధులు స్కూల్ విద్యార్థులు ఎంతో ఉత్సహంగా ఉదయమే హాజరై సాముహిక యోగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయటం జరిగిందని అన్నారు. యోగ ప్రతీ ఒక్కరు నిత్య జీవితంలో ఒక్క గంట సమయం కెటాయిస్తే ఏలాంటి జబ్బులు దరిచేరవని యోగా ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని యోగా ద్వారనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధింస్తుందని, యోగా తో భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపు లభించిందన్నారు. సంస్థలో పని చేయుచున్న ఉద్యోగులు వారి కుటుంబాలు యోగ లో పాలుపంచుకోవాలని జిఎం కోరారు. ప్రపంచ వ్యాప్తంగా యోగా బహుళ ప్రాచుర్యం పొంది నేడు ఆరోగ్య ప్రధాయినిగా నిలుస్తున్నదని దీనిని అందరు ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగా శిక్షణ ఆచరించి మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. యోగా ప్రదర్శనలో భాగంగా అన్నపూర్ణ యోగా మాస్టర్ శిష్యులతో పాటు ఆర్జీ–1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ సేవా అధ్యక్షురాలు యోగా ఆసనాలు వేయడం కొస మెరుపు.. యోగ గురువులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా సన్మానం చేసి బహుమతులను అందజేశారు. సింగరేణి హైస్కూల్, సేయింట్ పాల్ హైస్కూల్, శ్రీరామ విద్యానికేతన్ హైస్కూల్, వివేకానంద హైస్కూల్, జెడ్.పి.హెచ్.ఎస్ గాంధీనగర్ గర్ల్స్ హైస్కూల్, గుడ్ మార్నింగ్ స్కూల్ విద్యార్థులు ఆలాగే ఆర్జీ–1 ఏరియాలోని జిడికే, 1%ి3,2ి%2ఏ, 11 ఇంక్లైన్ ఓసి– 5, వివిధ డిపార్ట్మెంట్ మెంట్స్ లలో ఉద్యోగులచే సాముహిక యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎం సేఫ్టి అర్జీ రీజియన్ ఎస్.మధుసూదన్, యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఏఐటియుసి నాయకులు రంగు శ్రీను, సిఎంఓఎఐ ప్రతినిధి మల్లేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారులు నాగేశ్వర్ రావు, దాసరి వెంకటేశ్వర్ రావు, ఎసియంవో డాక్టర్ అంబిక, శివ నారయణ, ఆంజనేయులు, ఆంజనేయ ప్రసాద్, జితేందర్ సింగ్, వర ప్రసాద్, నాగుల వేణు, సీనియర్ పిఒ, శ్రావణ్ కుమార్, హనుమంత రావు, ఫిరోజ్ ఖాన్, యోగ శిక్షకులు అన్నపూర్ణ, లక్ష్మినారయణ, బాలయ్య, జ్యోతి, శారద, జ్యోతి, రవి తదితరులు పాల్గోన్నారు.

# ఆపరేషన్ కగార్ హత్యాకాండని ఆపాలి..

**● మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి: ఈ నరేష్ ● వరంగల్ జిల్లా కేంద్రంలో 25న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి ● పోస్టర్ ఆవిష్కరించిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ**



**తొలి అక్షరం/గోదావరిఖని: జూన్21:** మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలని, కాల్పుల విరమణ ప్రకటించి. మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 25న వరంగల్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ... శనివారం గోదావరిఖనిలో రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ మాట్లాడుతూ.. కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట 2026 కల్లా మావోయిస్టులను లేకుండా చేస్తామని ప్రకటించిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన నుండి ప్రారంభించిన యుద్ధం అమాయక ఆదివాసులతో పాటు మావోయిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను బూటకపు వెనకౌంటర్ల పేరిట హత్యలు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు జరిగిన బూటకపు ఎన్కౌంటర్లలో దాదాపు ఆదివాసులే ఎక్కువ భాగం మృతిచెందారన్నారు. అభివృద్ధి పేరిట రాజ్యాంగం చట్టాలలో పేర్కొన్న ఆదివాసుల హక్కులను కాలరాయడం జరుగుతుందని, అక్కడ ప్రకృతి వనరులు, ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంగా ఈ హత్యాకాండ సాగుతుందన్నారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సహా అనేకమంది కేంద్ర కమిటీ నాయకులను బూటకపు ఎన్కౌంటర్ల పేరట హత్యలు చేశారన్నారు. అడవుల నుండి ఆదివాసులను తరిమేయటానికి అన్ని విధాల ప్రయత్నాల దాడిలో భాగంగానే ఈ యుద్ధం సాగుతోందన్నారు. ప్రజల హక్కులపై మోడీ ప్రభుత్వం సాధిస్తున్న ఫాసిస్టు దాడిలో ఇది భాగమని, ఆదివాసీలతో సహా మావోయిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలను నిర్మూలించే ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలని, కాల్పుల విరమణ ప్రకటించి మోడీ ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈనెల 25న వరంగల్ లో జరిగే సదస్సు లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, నాయకులు ఐ రాజేశం, ఎం దుర్గయ్య, గుండేటి మల్లేశం, బతుకుల రాజన్న, ఎం కొమరయ్య, ఎస్ ప్రసాద్, బొట్టు రవికుమార్, తిరుపతి. పాల్గోన్నారు.